ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.04.06.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు వచ్చే నెల 21 నుండి ప్రారంభం కానున్నాయి.
2. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి అన్ని రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.
3. పేదలకు అందించే ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
4. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీటి సరఫరా నెపంతో ప్రజాధనాన్ని దోచుకుందని ఆరోపిస్తూ, బిఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావుకు నోటీసులు జారీ చేయడాన్ని బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థించారు.

---------------

**PARL SESSION**

కేంద్ర ప్రభుత్వం ఈరోజు వర్షాకాల పార్లమెంట్ సమావేశాల తేదీలను ప్రకటించింది. వచ్చే నెల 21న పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆపరేషన్ సిందూర్‌ను పరిశీలించడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. న్యూఢిల్లీలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ.... ఈ సమావేశాలు ఆగస్టు 12న ముగుస్తాయని చెప్పారు.

------ బైట్ కిరణ్ రిజుజు ----------

మన దేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తర్వాత జరగనున్న మొదటి పార్లమెంటు సమావేశం ఇదే....

**NSD**

-----------------------

**IMPEACHMENT**

ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అభిశంసన తీర్మానం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. కొన్ని నెలల క్రితం ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసం నుండి పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే... ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం న్యాయవ్యవస్థలోని అవినీతికి సంబంధించిన అంశమని, ఇందులో ఎటువంటి రాజకీయాలకు అవకాశం లేదని అన్నారు.

**NSD**

---------------------

**రెవెన్యూ శాఖ**

పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ రోజు మంత్రి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు చేసిన అప్పులకు ప్రతి నెలా 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**PTC,KMM**

--------------------

**GADWAL-ETHANOL**

జోగులాంబ గద్వాల్ జిల్లాలో నిర్మిస్తున్న ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈరోజు రైతులు నిరసన వ్యక్తం చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. నిరసన ప్రదర్శనకారులు పని ప్రదేశంలోకి చొరబడి, టెంటును, ఇథనాల్ తయారీ సంస్థకు చెందిన ఒక వాహనాన్ని ధ్వంసం చేశారు. గత సంవత్సరం అనుమతులు పొందిన కంపెనీ ఈ ప్రాజెక్టుకు పునాది వేసేందుకు సిద్ధమైంది. కాగా ప్రస్తుత నిబంధనల ప్రకారం ఇథనాల్ యూనిట్‌కు గ్రామసభ అనుమతి అవసరం లేదని స్థానిక పోలీసు వర్గాలు తెలిపినప్పటికి, ఈ ప్లాంట్ తమ పంటలకు, చుట్టుపక్కల పర్యావరణ వ్యవస్థకు హాని కలిగిస్తుందని అంటూ గ్రామస్తులు నిరసన తెలిపారు. పది గ్రామాల నుండి నిరసనకు దిగిన రైతులు అన్ని దిశల నుండి వచ్చి, ఆ ప్రదేశాన్ని చుట్టుముట్టి, తాత్కాలిక కట్టడాలను కూల్చివేశారు.

**PTC/MBNR**

------------------

**GOVERNOR**

తెలంగాణకు కేటాయించిన 2024 బ్యాచ్ ఐఏఎస్ అధికారులైన ట్రైనీ కలెక్టర్లు ప్రజలతో అనుసంధానమై ఉండాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. ఈరోజు హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో వారితో ఆయన సంభాషించారు. ప్రజలతో అనుసంధైనమై ఉండవలసిన ఆవశ్యకతను, క్షేత్రస్థాయిలో పని చేయవలసిన ప్రాముఖ్యతను గవర్నర్ వారికి స్పష్టం చేశారు. ప్రజల కోసం ప్రయాణించి వారిని కలుసుకొని, వారి సమస్యలను అర్థం చేసుకోవడమే ప్రజా సేవ పరమార్థమని చెప్పారు.

**MSL**

--------------------

**HAJ**

మక్కాలో దేశీయంగా వేలాది మంది భక్తులతో  14 లక్షల మంది అంతర్జాతీయ హజ్ యాత్రికులు సమ్మేళనం కావడంతో వార్షిక హజ్ తీర్థయాత్ర ఈరోజు అధికారికంగా ప్రారంభమైంది. మక్కాలో విపరీతమైన వేడి గాలులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఆదునిక భద్రతా చర్యలను సౌదీ అధికారులు ఈ సందర్భంగా తీసుకున్నారు. ఈ తెల్లవారుజాము నుంచే తీర్థయాత్రికులు మీన లోకి చేరుకుంటున్నారు. ఈ నెల 9వ తేదీ నాడు పవిత్ర ప్రార్థన లాంఛనాలు ముగియనున్నాయి.

**NSD**

----------------------

**మహబూబ్ నగర్**

మహబూబ్ నగర్ జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హన్వాడ మండలంలోని కొత్తపేట, టంకర, పెద్ద దర్పల్లి గ్రామాల్లో  పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి టంకర గ్రామంలోని రైతు వేదిక దగ్గర పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ...

**Byte: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**పీటీసీ/మహబూబ్ నగర్**

----------------------------

**FOOD POISONING**

హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక రోగుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ (IMH)లో 92 మంది రోగులు కల్తీ ఆహారం కారణంగా అనారోగ్యం పాలయ్యారని రాష్ట్ర ఆరోగ్య మంత్రి సి దామోదర్ రాజనరసింహ తెలిపారు. చికిత్స పొందుతున్న ఒక రోగి నిన్న మరణించారని,

మరణానికి కారణంపై దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. బాధితులలో 18 మంది పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. వీరిని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ (OGH)లో చేర్పించి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు, ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు. ఈ రోజు మానసిక ఆరోగ్య ఇన్ స్టిట్యూట్ ని సందర్శించిన మంత్రి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.... ఈ నెల 2న పేషెంట్లకు అందించిన ఆహారం నాణ్యతను పరిశీలిస్తున్నట్లు దీనిపై నివేదిక అందవలసి ఉందని మంత్రి చెప్పారు. నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని, "డైట్ కాంట్రాక్టర్" సేవలను రద్దు చేసినట్లు మంత్రి చెప్పారు. అనుమానిత ఫుడ్ పాయిజనింగ్ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారని రాజనరసింహ చెప్పారు.

**MIDDAY**

----------------------------

**ఖమ్మం జిల్లా**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా అనేది చాలా సులభమైన ప్రక్రియని, దీనిని ప్రతి ఒక్కరూ సులభంగా నేర్చుకోవచ్చని జిల్లాలో ఈనెల 10వ తేదీ నుంచి పది రోజులపాటు ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు యోగా గురువు కోదండరాం చెప్పారు.

---------- **బైట్** ---------

**పీటీసీ/ఖమ్మం**

-------------------------

**FACE TO FACE**

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత ఈరోజు ధర్నాచౌక్ వద్ద నిరసన తెలపడం కేవలం తన ఉనికిని చాటుకునే ప్రయత్నం మాత్రమేనని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అమలులో పాల్గొన్న ఎవరికైనా

విచారణ కమిషన్ నోటీసులు జారీ చేయవచ్చని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రికి నోటీసులు జారీ చేయడాన్ని మంత్రి సమర్థించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా నీటిని అందించే నెపంతో ప్రజా ధనాన్ని దోచుకుందని ఆయన ఆరోపించారు.

**PN**

---------------------------

**నిర్మల్ జిల్లా**

నిర్మల్ జిల్లాలో గ్రామ స్థాయిలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఈ రోజు మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రగతిరథం -ప్రజా చైతన్యం, ప్రచార రథయాత్ర వాహనాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడుతూ...

----------- **బైట్** ----------

**పిటిసి నిర్మల్**

-----------------------

**WEATHER**

రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు లేదా ఉరుములతో కూడిన జల్లులు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మాహబూబ్ నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులంబ గద్వాల జిల్లాలో ఈదురుగాలులు వీయవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.

**PN**

--------------------------------

**MAHA DHARNA:** The Telangana Jagruthi president and BRS MLC K Kavitha held a 'Maha Dharna' near Indira park today, in protest against the ruling Congress government's notices served on BRS chief and former chief minister Chandrashekhar Rao (KCR) in the Kaleshwaram lift Irrigation project irregularities. Chandrasekhar Rao is likely to appear before Justice PC Ghose Commission, probing irregularities in the execution of the multi-crore Project (KLIP) on June 11. Addressing the gathering at Dharna camp, Kavitha accused the Congress government of targeting the former chief minister in an attempt to divert public attention from its government failures. She alleged that the ruling Congress government constituted enquiry Commission on Kaleshwaram project only to defame the previous BRS government. MIDDAY 11

**PONNAM:** State Backward Classes Welfare Minister Ponnam Prabhakar today viewed arrangements being made for the smooth distribution of fish medicine at Exhibition Grounds in Nampally on June 8 and 9 coinciding with auspicious Mrugasirakarthe. Inspecting the arrangements at the Nampally Exhibition Ground for the distribution of fish prasadam, the Minister instructed the officials to take precautionary measures to ensure that there are no problems in the distribution of fish prasadam. He made several suggestions to Fisheries Corporation Chairman Mettu Sai Kumar on arrangements. The corporation has prepared 1.5 lakh fingerlings for the fish prasadam. Ponnam Prabhakar inquired from police on queue system and security arrangements. PN 10

**TRAFFICKING:** The Railway Protection Force (RPF) has rescued seven child trafficking victims and nabbed three traffickers at Secunderabad railway station under operation Action Against Human Trafficking (AAHT). The Secunderabad

Division of RPF in coordination with Anti-Human Trafficking Units (AHTU) of Ramagundam, Warangal, and Kazipet, a special drive was conducted in Raxaul Express from Sirpur Kagaznagar to Secunderabad. The operation was carried out in close collaboration with an NGO Bachpan Bachao Andolan (BBA). During intensive checks across general, sleeper, and AC coaches, seven child trafficking victims were identified, along with three suspected traffickers. PN 9

**GADWAL-ETHANOL:** Tension prevailed in Pedda Dhanwada village of Rajoli mandal in Jogulamba Gadwal district today after farmers staged a protest against the setting up of an ethanol plant. The situation took a turn when demonstrators stormed the worksite, damaging tents and smashing the windscreens of earth movers of the ethanol manufacturing company. The company had begun groundwork for the project after securing clearances last year. Sources from local police said the ethanol unit does not require Gram Sabha consent under existing norms. The villagers claimed that the plant will harm their crops and surrounding ecosystem. Tensions reached a boiling point when the protesting farmers from ten villages arrived from all directions, surrounded the site and dismantled temporary make-shift shelters. Jogulamba Gadwal Superintendent of Police Srinivas Rao said they advised company to vacate the area due to the charged atmosphere. Police teams remain deployed in area to prevent further unrest. PTC/MBBN 13

**FOOD POISONING:** State Health Minister C Damodar Rajanarasimha today said 92 patients undergoing treatment at the Institute of Mental Health (IMH) in Hyderabad were affected due to suspected food poisoning. One patient had died on yesterday and the cause of death was under investigation. Of those affected, 18 are stable and admitted to the Osmania General Hospital (OGH). They are expected to be discharged in a couple of days. Addressing reporters after visiting the IMH, Rajanarasimha said condition of remaining 74 patients are stable and receiving

special care from doctors. The minister said quality of food served to the patients on June 2 is under scrutiny and a report is awaited. He said further action would be taken as per the report and added services of the "diet contractor" have been terminated. A formal complaint has been lodged with police over the suspected food poisoning incident, he added. MIDDAY 12

**PARL SESSION :** UnionGovernment today announced schedule for the Monsoon Session of Parliament beginning 21st of next month. This came in the backdrop of Opposition parties' demand to convene a special session of Parliament to discuss Operation Sindoor. Talking to media in New Delhi, Parliamentary Affairs Minister Kiren Rijiju said the session will conclude on 12th August. (**S/B KIREN RIJIJU**) This will be the first Parliament Session after Operation Sindoor which was launched by India after the barbaric Pahalgam terrorist attack. NSD 7

**GOVERNOR:** State governor Jishnu Dev Varma today urged Trainee Assistant Collectors of 2024 batch IAS officers to stay connected with the people. The governor interacted with the Trainee Assistant Collectors of Telangana Cadre at Raj Bhavan in Hyderabad today. The Governor emphasized the importance of accessibility and ground-level engagement. The governor asked them to travel, meet people and understand their concerns which he termed the essence of public service. The Governor also noted that the State offers ample opportunities for innovation and meaningful contribution to development. MCRHRDI Vice Chairman and DG Santhi Kumari and Course Director Dr. K. Usha Rani accompanied the trainees. --------- MSL 10

**HAJ :** The annual Haj pilgrimage officially commenced today with over 1.4 million international pilgrims joining hundreds of thousands of domestic participants in Mecca, as Saudi authorities unveiled the most extensive safety preparations in the pilgrimage's modern history to combat potentially deadly extreme heat. Pilgrims began streaming into the tent city of Mina early this morning to observe the Day of Tarwiyah, marking the formal start of one of the

world's largest religious gatherings. The sacred rites are expected to conclude around June 9. NSD 8

**<u>IMPEACHMENT:</u>** Union Government is working on building a consensus among all political parties to initiate the process to bring an impeachment motion against former Delhi High Court judge Justice Yashwant Varma. A large stash of cash was recovered from the official residence of Justice Yashwant Varma in New Delhi a few months back. Talking to media in New Delhi, Parliamentary Affairs Minister Kiren Rijiju said that the impeachment motion against Justice Varma is a matter related to corruption in judiciary and there is no scope for any politicking in the matter. He added that Union government would like to have a united stand and Parliament as a whole will have to come together to discuss this matter. Terming the issue as serious, Rijiju said any discussion on corruption in the judiciary or anywhere has to be taken in the best interest of the nation**.(SOUND BYTE) NSD 11**

**<u>FACE TO FACE:</u>** State BC Welfare Minister Ponnam Prabhakar termed Bharat Rashtra Samithi (BRS) MLC K. Kavitha's protest at Dharna Chowk today against notices to former Chief Minister Chandrasekhar Rao — by the Justice PC Ghosh commission as mere attempt to make her presence felt. He said the enquiry commission can call or issue notices to anyone involved in the execution of the Kaleshwaram project. The Minister defended the issuance of notices to the former Chief Minister. He alleged that the previous BRS government had looted public money under the pretext of providing water by constructing irrigation projects. Later the minister attended the Face-to-Face with Minister' at Gandhi Bhavan in Hyderabad and received petitions from the public as well as party workers. PN10

**<u>WEATHER:</u>** Light to moderate rain or thunder showers very likely to occur at isolated places over Telangana. Gusty winds very likely to occur at isolated places in the districts Nizamabad, Rajanna Sirsilla, Nalgonda, Siddipet, Rangareddy,

Hyderabad, Medchal Malkajigiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet and Jogulamba Gadwal of Telangana. PN 5

**HEADLINES**

1. The Monsoon Session of Parliament to begin from 21st of next month.
2. Union Government is working on a consensus among all political parties to initiate process of impeachment motion against former Delhi High Court judge Justice Yashwant Varma.
3. BC Welfare Minister Ponnam Prabhakar defends issuance of notices to the BRS President Chandrasekhar Rao alleging previous BRS government looted public money under pretext of providing water.
4. The annual Haj pilgrimage officially commenced today (**URDU)**

**ORDER**

PARL SESSION – IMPEACHEMENT – FACE TO FACE – MAHADHARNA – GOVERNOR -

**BREAK**

GADWAL ETHANOL - FOOD POISONING – PONNAM – HAJ – WEATHER - TRAFFICKING - OTHER ITEMS IF ANY...